# భావోద్వేగాల బాల్యపు సంగతులు

# "మనూళ్ళల్లో మా కథలు"

వేమూరి కమలాకర్ సుజాత



తెలుగు పదాలకు వెలుగులు దిద్దిన పదనిర్దేశి..

ఆధునిక సాహితీ ప్రక్రియలలో అన్ని రుచులను చవి చూసిన నేర్పరి..

వేలాది విద్యార్థులకు విద్యాదానం చేసిన ఉపకులపతి..

దళిత భూమిలో నుంచి చొచ్చుకొచ్చిన విత్తనం ఎన్నో కష్టాలు, వివక్షతల ఎదురీతలను ఎదుర్కొని ఏపుగా పెరిగిన సాహితీ విద్యా వటవృక్షం..

అసాధారణ సాహితీ శిఖరం..

ఆరు దశాబ్దాలు పైగా అలుపెరుగక సాహితీ సేద్యం చేస్తున్న సాహితీ కృషీవలుడు...

ఓవైపు సృజనాత్మక రచనలకు శ్రీకారం చుడుతూ..

మరో వైపు సాహిత్య విమర్శను సుసంపన్నం చేస్తున్న సవ్యసాచి..

సమాజిక రచయిత అభ్యుదయ రహదారి..

ఆధునిక తెలుగు సాహిత్యంలో తెలుగు బహుజన ప్రతిఘటనకు సంబంధించిన తొలి సాహిత్యానికి ఆనవాళ్ళుగా నిలిచిన సాహితీ శ్రేష్ఠులు..

పద్మశ్రీ కల్నల్ (గౌరవ)జ్ఞానపీఠ్ - మూర్తి దేవి,

అవార్డు గ్రహిత తెలుగుభారతి స్వీకర్త కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత!


శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి

ఆంధ్రాచార్యులు, సాహితీ స్రష్ట!

మహా మెధావి,అంతకు మించిన గొప్ప మానవతామూర్తి!

అత్యున్నత స్థాయికి చేరినా,మూలాలను మరచిపోని స్ఫూర్తి శిఖరం ..

"మనూళ్ళల్లో మా కథలు" పుస్తకంలోని అట్ట పై భాగంలో ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి నిండైన విగ్రహం రూపం ముఖ చిత్రంగా ముద్రింపబడి వెనుక అట్ట పై భాగంలో కూడా ఇనాక్ గారి చిత్రంతో పాటు వారి గురించి క్లుప్త వివరాలతో నిండి ఉన్నది.




మనూళ్ళల్లో మా కథలు" మొత్తం 13 కథలతో పుస్తకం (ఆత్మకథాత్మక కథానికలు)

ఈ 13 కథలు వరుసగా ఇలా ఉన్నాయి.

1.ఇల్లు 2. గవద బిళ్ళలు 3. పసుపుతాడు 4. ప్రకాశం పంతులు గారు, 5. అక్కు పక్షి, 6.నేతి గారెలు, 7. నీటి గండం, 8.బాయిలో పడ్డావోడు, 9.ఏడిస్తేనే ఆనందం, 10.బంతి బువ్వ

11.కోరీతిర్నాల 12.'నీ మురికిని'13.పందెం ఇలా ఇంపైన శీర్షికలతో సుమారు 75 సంవత్సారాలు క్రితం రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి బాల్యంలో వారి 5 ఏండ్ల నుండి 10 ఏండ్ల వరకు జరిగిన సంఘటనల ఆధారంగా లిఖించబడిన కథలు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో మాదిగ పల్లెతో పెనవేసుకొన్న సంఘటనలు అనుభవాలుతో ముడిపడిన కథలు ఈ పుస్తకంలో నిండి ఉన్నవి. ఈ కథల్లోని రచయిత ఇనాక్ గారి అమ్మ,నాన్న, ప్రకాశం పంతులు, అయ్యవారులైన దేవదాసు గారు, మామయ్యలు, బంధువులు, ప్రజలు, ప్రకృతి, గాలి, నీరు, నేల, నింగి, క్షుదాగ్ని, ఇనాక్ గారు, తోటి ఈడు వాళ్ళు, వేజండ్ల గ్రామం ఈ కథానికల్లోప్రధాన పాత్రలు మనూళ్ళల్లో మా కథలు ఇనాక్ గారికి తెలిసిన,చూచిన,అనుభవించిన జీవిత శకలాలే కథేతివృత్తాలుగా తీసుకొని వ్రాయబడిన పుస్తకం ఇది.ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్న కళావతి గారికి హృదయపూర్వకంగా అభినందనలు .

2019 సంవత్సరంలో ప్రథమ ముద్రణతో వెలువడింపబడిన సాహిత్యం 98 ఇందులో రచయితైన ఇనాక్ గారు గుంటూరు యాసతో బాల్యపు జీవితంలో జరిగిన సంఘటనలు స్మృతులు ఆధారంతో రచించిన కథలు అతి రమ్యంగా కళ్ళకు కట్టినట్లుగా అక్కడక్కడ కథా నిర్మాణంలో అలంకార ప్రాయంగా పద ప్రయోగాలు చేయడంతో పాత్రల స్వభావచిత్రణకు, కథకు పట్టును కుదిర్చి పాఠకుల హృదయాలను ఆకొట్టుకొన్నాయి. వర్థమాన కథా రచయితలకు మార్గదర్శక రూపకంగా ఈ కథలున్నాయి.

ఈ పుస్తకం సంపుటిలోని నున్న ప్రతి కథ మేలిమి బంగారం రూపాలే. కథలంటే ఊహాత్మకమైన కథలే కాదు నిజ జీవితంలోని సంఘటనలను అది స్వీయ జీవితంలోని సంఘటనలను కథగా మలచడం అంటే కత్తి మీద సామే అయినా.. సాహితీ శ్రేష్టులైన ఇనాక్ కలం నుండి జాలువారితే

పాత్రలన్ని మన కంటి ముందు కదలాడక మానవు.ఇవి భూత కాలానికి సంబంధించిన కథలైనప్పటికి, వర్తమాన భవిష్యత్ తరాలవారికి ఎంతో స్ఫూర్తిదాయకమైన కథలు.వీటిని పాఠశాల స్థాయిలో పాఠ్యాంశాలుగా, గ్రంథాలయాలలోను చేర్చవలసిన పుస్తకం భావి పౌరులకు బంగారు బాట వేసిన వారమౌతాము.

అయితే "మనూళ్ళల్లో మా కథలు"సంపుటి నుంచి నేను 3కథాంశాలను తీసుకొని

సంక్షిప్తంగా విశ్లేషణాత్మక వ్యాసం అందించ దలచుకొన్నాను.

1"ఇల్లు"

2."గవద బిళ్ళలు"

3 "ఏడిస్తేనే ఆనందం"

"ఇల్లు" అనే కథానికలో ముఖ్యమైన పాత్రలు ఇనాక్ గారి అమ్మా,నాన్న, ఇనాక్ గారు వారి చెల్లి, పూజారి, పరిసర ప్రాంతంలోని జనాలు, గమిని శ్రీరామయ్య గారి పశువుల పాక కథానికలో కథా నేపథ్యం క్లుప్తంగా చెప్పుకొంటే ఒంటి నిట్టాడి ఇల్లు నుంచి వేసవిలో రెండు నిట్టాళ్ళు ఇల్లును గట్టి గోడలతో కట్టుకొని సంప్రదాయ బద్దంగా గృహప్రవేశం చేసిన తరువాత వాన కాలం వచ్చి భీభత్సకరమైన వర్షం కురవడంతో క్రొత్తగా కట్టుకొన్న ఇల్లు కూలిపోతుందని భయం వేసి అందులోనే వారి అమ్మ గొడ్లును కట్టి తాళం వేసి తలదాచుకోవడానికి గమిని శ్రీరామయ్య వద్ద జీవితంగా చేస్తున్న నాన్న వారి గొడ్ల సావిడి సురక్షితం అని చెప్పడంతో నలుగురు కుటుంబ సభ్యులు చేరి రెండవ రోజు గాలి వాన తగ్గుముఖం పడటంతో సొంత ఇంటికి తిరుగు ముఖం పట్టగా పాతిక ఇల్లులు వరకు ఒంటి నిట్టాడి ఇండ్లు

కూలిపోయినా తమ ఇల్లు మాత్రం ఏం మాత్రం చెక్కు చెదరకుండా నవ్వుతూ ఆహ్వానం పలికింది అంటూ కథ ముగుస్తుంది.

భీకరవానే వారిని భయభ్రాంతులకు గురి చేసింది.కథలో రెండు నిట్టాలు ఇల్లు వర్ణన, క్రొత్త ఇంటిలో కుటుంబం పొందిన ఆనందానుభవాలు ఊరి ప్రజలతో అమ్మ పొందిన మెప్పులు,హఠాత్ పరిణామంగా కుంభ వృష్టికి కుటుంబం వారు పొందిన మానసిక భయాందోళనలు, వర్షంతో నిండిన రహదారులపై

ప్రయాణం,ఆకలి, వర్షంలో ఇల్లు ఏమైపోతుందోనని భయాందోళనలు రచయిత పాత్రల చిత్రణను సృజనాత్మకంగా మలిచి పాఠకుల మదిలోతులోకి చేర్చారు.

రచయిత కథకు తగిన శీర్షికను ఎంపిక చేసుకొని కథా కథనాన్ని సాగించిన తీరు యధార్థ సంఘటనల పాత్రలను ఉట్టి పడేలా చేస్తుంది.

2."గవద బిళ్ళలు" ఈ కథానికలో ముఖ్య పాత్రలు ఇనాక్ గారు, వారి అమ్మ, తండ్రి కాగా తొంగి చూసి పోయే పాత్రలు ఊరి నాటు వైద్యులు మాధవయ్య, పిల్లలు డాక్టర్ చెంచురామయ్య కనిపిస్తారు.

"గవద బిళ్ళలు" ఈ కథానిక క్లుప్తంగా చూసుకొంటే ఇనాక్ గారికి చలి కాలంలో గవద బిళ్ళలు వచ్చి విపరీతమైన జ్వరం,దగ్గు,వాపు వస్తే వాపు ఉన్న చోట కాలిస్తే కరిగిపోయి తగ్గుతుందని ఇనాక్ గారి అమ్మకు ఎంతమంది చెప్పినా వారెవ్వరి మాటలను పట్టించుకోక సున్నితమైన నాటు వైద్యం అటు పిమ్మట పిల్లవాడి ఆరోగ్యం కాపాడే నిమిత్తం ఒంటరిగా చంకనేసుకొని గుంటూరు పట్నం పోయి ఎంతో ఖర్చుతో కూడిన వైద్యానికి వెనుకాడక హాస్పత్రిలో జేర్పించి తిండి నిద్రాహారాలు మాని తగ్గేదాక కంటికి రెప్పలా కాపాడి తగ్గగానే ఇంటికి చేరాక ఇనాక్ గారి తండ్రి అమ్మ రొంటి చీర మడతలో డబ్బులు ఖర్చైపోయి కాలిస్తే పోయేదానికి కూడబెట్టిన సొమ్మును ఖర్చు చేసావెందుకని నిలదీయగా కాలిస్తే చందమామ లాంటి మొఖం మీద మచ్చ మిగిలి పోతుందని డబ్బు దేముంది ఈయల పోతే రేపు సంపాదించుకోవచ్చు వీడి అందం పోతే ఎక్కడినుంచి తెస్తావు చెప్పు అని అనడంతో కథ ముగుస్తుంది.

ఈ కథలో అమ్మ వ్యక్తిత్వంలో నున్న ధైర్యాన్ని, పొదుపును ప్రేమను, వారి ఆర్థిక పరిస్థితులు, సామాజిక ఆర్థిక విషయాలను తల్లి కొడుకుల మధ్య నున్న అనురాగ బాంధవ్యాలు, భార్య భర్తల మధ్య నమ్మకం, జబ్బు పడినప్పుడు ఇరువురి మనసులో కదిలిన భావాల పరంపరలను,సంఘటనలను పాలు మానవీయ కోణాలను, పాత్రల స్వభావాలను పద ప్రయోగాల విరుపులుతో సరళమైన భాషలో రచయిత పాఠకులకు ప్రత్యక్ష వీక్షణం చేయించారు.

9."ఏడిస్తేనే ఆనందం" ఈ కథానికలో ప్రధాన పాత్రలు ఇనాక్ గారు, దేవదాసు సార్, అపరంజితమ్మ

తోటి పిల్లలు, ఇనాక్ గారి అమ్మ, వేజెండ్ల, గుంటూరు ప్రాంతాలు

కథను క్లుప్తంగా పరిశీలిస్తే ఇనాక్ గారి తండ్రిగారు ఇనాక్ గారిని చదువు మాన్పించి దొరగారి గొడ్లకాడ జీతగాడిగా కుదర్చడంతో ఆరు నెలలు ఎలాగోలా పని చేసి చివరకు ఆ పని మానేసి చెట్టూ పుట్టా వెంబడి తిరుగుతూ కాలక్షేపం చేస్తున్న సమయాన దేవదాసు దంపతులు తమ ఊరుకి రావడం దేవదాసు అయ్యవారు బడి మాని పిల్లలకు,చదువుకోని పిల్లలకు చదువు నేర్పించి ఉన్నత తరగతులలో చేర్చడం అతని లక్ష్యంగా చేసుకుని ఎండాకాలం పిల్లల్ని చేరదీసి తన లక్ష్యాన్ని అమలు చేస్తున్న తరుణంలో మాష్టారు

గారు చదువు చెబుతున్న చేరువులో చేరి మాష్టారు వద్దనున్న పిల్లల్ని అడుగుతున్న నోటి

లెక్కలును విని ఇనాక్ గారు పలక బలపం లేకుండానే ఠక్కున సమాధానాలు చెప్పడంతో ఇనాక్ గారికి చదువు పైన ఉన్న ఆశక్తిని గ్రహించి మూడు నెలల్లో మూడు సంవత్సరాల చదువును పూర్తి చేస్తే పై తరగుతుల చదివేందుకు గుంటూరు పట్నంలో చేర్పిస్తానని చెప్పడంతో పట్టువదలని విక్రమార్కుడిలా మూడేండ్ల చదువును మూడు నెలల్లో పూర్తి చేయగా గుంటూరు పట్టణంలో ఫస్టు ఫారం ప్రవేశ పరీక్ష రోజుకు రెండు చొప్పన రెండు రోజులు రావాల్సిన పరీక్షను వేజెండ్ల రైల్వేస్టేషన్ కి 5:30 గంటలకు చేరితే 6 గంటలకు రైలు బయలుదేరి పరీక్షను అందుకొని గుంటూరుకు చేరుకొని మొదటి రోజు పరీక్షలను పూర్తి చేసాడు.రెండవ రోజు నాడు ట్రైన్ లో పోలీసులు , స్క్వాడ్ ఉండడం, టిక్కెట్ కొనే స్తోమత లేకపోవడంతో ట్రైన్ ఎక్కడం మానుకొని ఎనిమిది మైళ్ళు దూరం గుంటూరు దాకా రైలు కట్టా కాలి బాటలో రైలు పట్టాలను దాటుకొంటూ పరుగులు తీసి పరీక్ష హాలులో సమయానికి చేరుకోవడం దేవదాసు సార్ చూసి ఇనాక్ గారిని హత్తుకొని అమ్మలా తడుముతూ ఏడ్చిన సార్ ను చూసి ఆశ్చర్యం వేసినా సాయంత్రం ఇంటికి చేరిన ఇనాక్ గారు గుర్తు చేసుకొని కుమిలి కుమిలి ఏడ్వడం ఆ సంఘటన ఎప్పుడు గుర్తొచ్చినా ఏడుపొస్తుందని చెప్పడంతో కథ ముగుస్తుంది.

ఈ కథకు తగ్గట్టు శీర్షికను నిర్ణయించి మనసుకు హత్తుకునేలా చేసారు రచయిత.దైవం మానుష రూపేణ దేవదాసు మాష్టారు దొరకడం ఇనాక్ గారి అదృష్టం. పట్టుదల, దీక్ష, తపన, శ్రమ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపితం చేసుకొన్న శిష్యుడి నిజమైన కథ.

ఆనాటి సాంఘిక పరిస్థితులు,వారి కుటుంబ పరిస్థితులును తెలియజేసే గురువులు ఉన్నత లక్ష్యాలతో శ్రమిస్తే తమ వద్ద మెరికలాంటి పిల్లలు తయ్యారవ్వక మానరని నిరూపితం చేసిన యదార్థ కథ

ఇనాక్ గారి ఈ కథా సంపుటి పుస్తకంలోని ప్రతి కథ పాఠకుల హృదయాలను కదిలించి మనసుకు హత్తుకుని, ఆలోచనాత్మకంగా, నిలకడగా సాగిపోయే పాఠకుడిలో ఆయా సంఘటనల పట్ల వాస్తవిక దృష్టిని కలిగించి దళిత జీవితంలోని ఆత్మ గౌరవ ధిక్కార స్వభావానికి ప్రాతినిధ్యం వహింపచేసాయి.

***

